# కార్యకర్తలే మా బలం..

- ఏ పార్టీకి లేనంత బలగం బీఆర్‌ఎస్‌కు ఉన్నది..
- ఎలక్షన్లప్పుడు వచ్చే గెస్ట్ క్యారెక్టర్లతో జాగ్రత్త
- రానున్న ఎన్నికల్లో గులాబీ పార్టీదే హవా
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్


ఇంటర్నేషనల్ ఫెయిర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 22 : మా బలం, బలగం బీఆర్‌ఏస్ సైన్యమే నని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాల యంలో నియోజకవర్గంలోని బీఆర్‌ఏస్ బూత్ ఇన్‌చార్జీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ పార్టీకి లేనంత కార్యక ర్తలున్న పార్టీ బీఆర్‌ఏస్ అని గర్వంగా చెప్పుకుంటామన్నారు. క్రమశిక్షణ గల బీఆర్‌ఏస్ పార్టీ పైనికులు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమయ్యేలా ఎంతో కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. పదేండ్లలోనే 60ఏండ్ల అభివృద్ధి సాధించామని, ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేశామ న్నారు. మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. సీఎం కేసీ ఆర్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, సంక్షే మాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు. క్షేత్రస్థాయిలో మిగతా పార్టీల నేతలకు కనీసం ఏజెంట్లు కూడా దొరకని పరిస్థితి ఉందని, అయినప్పటికీ పోలింగ్ వరకు పార్టీ కేడర్ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో గ్రంథాల యాల సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్, సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షుడు శంతన్నయాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహ్మాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలు ఖాళీ..**

అధికార బీఆర్‌ఎస్ పార్టీ హవాతో ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అయిపోయా యని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండలం టంకరకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, రమేశ్, వేపూరు మల్లేశ్, నారా యణ, ఆంజనేయులు, వెంకటయ్య, నాగరాజు, చాన్న రాములు, కేశవులుతో పాటు 100మందికిపైగా మంత్రి సమ క్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**అబ్దుల్ ఖాదర్‌దర్గాలో ప్రార్థనలు..**

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 23 : జిల్లా కేంద్రంలోని అబ్దుల్‌ఖాదర్ ద ర్గాలో శనివారం రాత్రి నిర్వహించిన నా తే మహిఫిల్ కార్యక్రమానికి మంత్రి శ్రీ నివాస్‌గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చై ర్మన్ అబ్దుల్ రహెమాన్, దర్గా ప్రతి నిధి జమీర్, నాయకులు సమాద్‌ఖాన్, సుల్తాన్, వాజిద్, ఎజాజ్ పాల్గొన్నారు.

**ఉన్నత విద్య అందించడమే లక్ష్యం..**

పాలమూరు, అక్టోబర్ 22 : అమె రికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాల్లోని యునివర్సిటీల్లో ఉన్నత విద్య తోపాటు స్కాలర్‌షిప్, ఉద్యోగ అవకా శాలు కల్పించడమే లక్ష్యంగా ఇంటర్నేష నల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రతి సంవ త్సరం మహబూబ్‌నగర్‌లో నిర్వహిం చేందుకు పూర్తి సహకారం అందిస్తామ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మహబూబ్‌నగర్‌లోని సుదర్శన్ కన్వెన్ష న్‌హాల్లో ఏర్పాటు చేసిన మహబూబ్‌న గర్ ఫస్ట్ ఎవర్ బిగ్గెస్ట్ స్టడీ అబ్రాడ్ ఫెయిర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ వన్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌కు చెందిన యువత విదేశాల్లో విద్యనభ్యసించడం కోసం శాంత నారాయణగౌడ్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన స్కిల్, డెవల ప్మెంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామ న్నారు. యువతకు విదేశాల్లో చదువుకు నేలా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలను శాంతనారాయణగౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. మహ బూబ్‌నగర్‌కు అంతర్జాతీయ స్థాయి కంపెనీలు తరలి వస్తున్నాయని, అమర రాజా కంపెనీతో 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నా మన్నారు. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక ఇంజినీరింగ్ కళాశా లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిం చారు. ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ ఫెయిర్‌లో పాల్గొనడానికి వచ్చిన యుని వర్సిటీల ప్రతినిధులు, నిర్వాహకులను మంత్రి అభినందించారు. కార్యక్ర మంలో ఇంటర్నేషనల్ ఫెయిర్ నిర్వాహ కులు వంశీవినయ్, అంకిత్‌జైన్ తదిత రులు పాల్గొన్నారు.

**అమ్మవారికి ప్రత్యేక పూజలు..**

జిల్లా కేంద్రంలోని కొత్తగంజి చౌరస్తా, బీఎన్ రెడ్డి కాలనీలో, ధనలక్ష్మీ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గామాతకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పూజలు చేశారు. అదేవిధంగా ప్రేమన గర్ బెస్త సంఘం కమ్యూనిటీ హాల్ సమీ పంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు అప్పన్నపల్లిలోని గణేశ్ మండ పంలో శివమారుతి భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడుగుల భజన, అందెల పూజా కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పన్నపల్లి బ్రిడ్జిని శరవేగంగా పూర్తి చేసామన్నారు.

**నీలికుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం..**

జిల్లా కేంద్రంలోని పద్మావతి కాల నీలో నీలికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కాళికాదేవి, మహాకాళేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మ వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## మా కాలనీలో వేరే పార్టీకి చోటులేదు..

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 22 : మా కాలనీలో వేరే పార్టీకి చోటులే దని.. కారు గుర్తుకు ఓటేసి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని ఆదివారం జిల్లా కేంద్రంలోని కేటీఆర్ నగర్ (డబుల్‌బెడ్రూం కాలనీ) కాలనీవాసులు తీర్మానం చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధికే పట్టం కట్టేందుకు కాలనీవాసులంతా ఒకే మాటపై నిలుస్తున్నామని వెల్లడించారు. కార్య క్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, డబుల్‌బెడ్రూం కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్న కాలనీవాసులు

## బీఆర్‌ఎస్ పాలనలోనే
# అన్నివర్గాల సంక్షేమం

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు
- అమ్మవారికి ప్రత్యేక పూజలు


ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మైనార్టీ యూత్ నాయకులు

జడ్చర్ల, అక్టోబర్ 22 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరిందని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్లలోని 17వ వార్డులో యూత్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు 60 మంది ఎమ్మెల్యే సమ క్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్చర్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే గులాబీ పార్టీని గెలిపించాలన్నారు.

**దుర్గామాతకు ప్రత్యేక పూజలు..**

మిడ్జిల్, అక్టోబర్ 22 : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మండలంలోని వాడ్యాల్‌లో శరన్నవరాత్రి వేడు కల్లో సందర్భంగా దుర్గమాతకు ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్య క్షుడు జంగిరెడ్డి, నాయకులు సుధాబాల్‌రెడ్డి, బాలు, శ్రీనివాసులు, యాదయ్య, సుకు మార్, వెంకటయ్య, భాస్కర్, నరసింహ తదితరులు ఉన్నారు.

## బంగారు భవిష్యత్ కోసం
# పాటుపడుదాం

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



యువ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), అక్టోబర్ 22 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత సైనికుల్లా పనిచేసి హ్యాట్రిక్ విజయాన్ని సాధించి యువ తెలంగాణ కోసం పాటుపడదామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నచిం తకుంట మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ యువ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. 60ఏండ్లు పాలించిన నాయకులు తెలంగాణకు ఒరుగబెట్టిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు పాలమూరు కరువు కాటకాలతో అల్లాడిందని, ఇప్పుడొచ్చి ఏదో చేస్తామని ప్రగల్బాలు పలికితే నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. సీఎం కేసీఆర్ సాగు నీటి కోసం అనేక రిజర్వాయర్లు, చెక్ డ్యాంలు నిర్మించి వ్యవసాయానికి పెద్ద పీట వేశారన్నారు. ఊకచెట్టు వాగుల్లో 30 చెక్‌డ్యాంలు నిర్మించి జీవనదులుగా మార్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథ కాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. కార్య క్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాక ర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరి, వివిధ మండ లాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

MBA/B.Ed
Seats are available with or without entrance
SHADNAGAR
9866958815
9392639172

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

- కర్ణాటకలో ఆరుగంటల కరెంట్ కూడా లేదు
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

కోయిలకొండ, అక్టోబర్ 22 : కాంగ్రె స్‌కు ఓటు వేస్తే నట్టేట ముంచేస్తారని, ఇ ప్పటికే నమ్మి మోసపోయిన కర్ణాటక రై తులు లబోదిబోమంటున్నారని నారా యణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, ఉబ్బలిగుండా, కానుగుబం డతండా, వింజమూరు తదితర గ్రామా ల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ నాయ కులు చెప్పే మాటలకు, చేసే పనులకు ఎలాంటి పొంతన లేదన్నారు. కర్ణాట కలో రైతులకు 6గంటల కరెంట్ ఇవ్వడం లేదని, నమ్మి ఓటు వేస్తే రైతు లను నట్టేట ముంచారని అక్కడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతు లకు 24గంటల ఉచిత కరెంట్ ఇచ్చి ఆదుకొంటున్నది దేశంలోనే కేవలం తెలంగాణ ప్రభుత్వమన్నారు. తండాల ను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చే సి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి అఖండ మెజార్టీతో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ప్రజలు ఎప్పుడో నిర్ణ యించుకొన్నారన్నారు. కోయిలకొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చే శామని, మరోసారి ఆదరిస్తే మరింత అ భివృద్ధి చేస్తామన్నారు. చేసిన అభివృద్ధికి సంబంధించి పూర్తి వివరాలతో ప్రజలకు కరపత్రాల ద్వారా వివరిస్తున్నామన్నా రు. కార్యక్రమంలో పేట సమన్వయకర్త ఎస్.రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయభా స్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బి.కృష్ణయ్య, సింగిల్‌విండో చైర్మన్ శ్రీని వాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణయ్యయా దవ్, రైతుబంధు కన్వీనర్ మల్లయ్యయా దవ్, సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకు లు రవి, భీంరెడ్డి, రాములు, శ్రీనివాస్‌రె డ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు..**

మండలంలోని వివిధ గ్రామాల నుం చి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మండ లానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు, మాజీ ఎంపీపీ అర్జుమాన్ పాతి మా, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షు డు సయ్యద్ శమీమ్‌తోపాటు 150 మంది నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. కానుగుబండతండా, కళ్యాణన గర్, వింజమూరుకు చెందిన కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున ఎమ్మెల్యే రాజే దర్‌రెడ్డి సమక్షంలో 250మంది కాంగ్రె స్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు.